# యెషయా 2వ అధ్యాయము

యూదాను గూర్చియు యెరూషలేమును గూర్చియు ఆమోజు కుమారుడైన యెషయాకు దర్శనమువలన
కలిగిన దేవోక్తి-
2 అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శజఖరమున స్థిరపరచబడి
కొండలకంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు
3 ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము, యెరూషలేములోనుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును.
జనములు గుంపులు గుంపులుగా వచ్చి -యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు
మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును
మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు
4 ఆయన మధ్యవర్తియైన అన్యజనులకు న్యాయము తీర్చును. అనేక జనములకు తీర్పుతీర్చును
వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను, తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు
జనముమీదికి జనము ఖడ్గమెత్తక యుండును. యుద్ధము చేయ నేర్చుకొనుట ఇక మానివేయును
5 యాకోబు వంశస్థులారా, రండి. మనము యెహోవా వెలుగులో నడుచుకొందము
6 యాకోబు వంశమగు ఈ జనము తూర్పున నుండిన జనుల సం&రపదాయములతో నిండుకొనియున్నారు
వారు ఫిలిష్తీయులవలె మంత్రప్రయోగము చేయుదురు
అన్యులతో సహవాసము చేయుదురు గనుక నీవు వారిని విసర్జించి యున్నావు
7 వారి దేశము వెండి బంగారములతో నిండియున్నది. వారి ఆస్తి సంపాద్యమునకు మితిలేదు
వారి దేశము గుఱ్ఱములతో నిండియున్నది వారి రథములకు మితిలేదు
8 వారి దేశము విగ్రహములతో నిండియున్నది. వారు తమ చేతిపనికి తాము వ్రేళ్లతో చేసిన దానికి
నమస్కారము చేయుదురు
9 అల్పులు అణగద్రొక్కబడుదురు ఘనులు తగ్గింపబడుదురు. కాబట్టి వారిని క్షమింపకుము
10 యెహోవా భీకరసన్నిధినుండియు ఆయన ప్రభావ మహాత్మ్యమునుండియు బండ బీటలోనికి దూరుము
మంటిలో దాగియుండుము.
11 నరుల అహంకారదృష్టి తగ్గింపబడును. మనుష్యుల గర్వము అణగద్రొక్కబడును. ఆ దినమున యెహోవా
మాత్రమే ఘనత వహించును
12 అహంకారాతిశయముగల ప్రతిదానికిని ఔన్నత్యముగల ప్రతిదానికిని
విమర్శించు దినమొకటి సైన్యములకధిపతియగు యెహోవా నియమించియున్నాడు అవి
అణగద్రొక్కబడును
13 ఔన్నత్యము కలిగి అతిశయించు లెబానోను దేవదారు వృక్షములకన్నిటిని, బాషాను సింధూర
వృక్షములకన్నిటికిని

14 ఉన్నతపర్వతములకన్నిటికిని ఎత్తయిన మెట్లకన్నిటికిని
15 ఉన్నతమైన ప్రతిగోపురమునకును బురుజులుగల ప్రతి కోటకును
16 తర్షీషు ఓడలకన్నిటికి రమ్యమైన విచిత్ర వస్తువుల కన్నిటికిని, ఆ దినము నియమింపబడియున్నది
17 అప్పుడు నరుల అహంకారము అణగద్రొక్కబడును . మనుష్యుల గర్వము తగ్గింపబడును ఆ దినమున
యెహోవా మాత్రమే ఘనత వహించును
18 విగ్రహములు బొత్తిగా నశించిపోవును
19 యెహోవా భూమిని గజగజ వణకింప లేచునప్పుడు ఆయన భీకర సన్నిధినుండియు, ఆయన ప్రభావ
మహాత్మ్యమునుండియు, మనుష్యులు కొండల గుహలలో దూరుదురు నేల బొరియలలో దూరుదురు.
20 ఆ దినమున యెహోవా భూమిని గజగజ వణకింప లేచునప్పుడు
21 ఆయన భీకర సన్నిధినుండియు ఆయన ప్రభావ మాహాత్మ్యము నుండియు, కొండల గుహలలోను
బండబీటలలోను, దూరవలెనన్న ఆశతో నరులు తాము పూజించుటకై చేయించుకొనిన వెండి
విగ్రహములను సువర్ణ విగ్రహములను ఎలుకలకును గబ్బిలములకును పారవేయుదురు
22 తన నాసికారంధ్రములలో ప్రాణము కలిగిన నరుని లక్ష్యపెట్టకుము; వానిని ఏవిషయములో ఎన్నిక
చేయవచ్చును?

# Isaiah 2

1The word that Isaiah the son of Amoz saw concerning Judah and Jerusalem.

2And it shall come to pass in the last days, that the mountain of the LORD's house shall be established in the top of the mountains, and shall be exalted above the hills; and all nations shall flow unto it.

3And many people shall go and say, Come ye, and let us go up to the mountain of the LORD, to the house of the God of Jacob; and he will teach us of his ways, and we will walk in his paths: for out of Zion shall go forth the law, and the word of the LORD from Jerusalem.

4And he shall judge among the nations, and shall rebuke many people: and they shall beat their swords into plowshares, and their spears into pruninghooks: nation shall not lift up sword against nation, neither shall they learn war any more.

5O house of Jacob, come ye, and let us walk in the light of the LORD.

6Therefore thou hast forsaken thy people the house of Jacob, because they be replenished from the east, and are soothsayers like the Philistines, and they please themselves in the children of strangers.

7Their land also is full of silver and gold, neither is there any end of their treasures; their land is also full of horses, neither is there any end of their chariots:

8Their land also is full of idols; they worship the work of their own hands, that which their own fingers have made:

9And the mean man boweth down, and the great man humbleth himself: therefore forgive them not.

10Enter into the rock, and hide thee in the dust, for fear of the LORD, and for the glory of his majesty.

11The lofty looks of man shall be humbled, and the haughtiness of men shall be bowed down, and the LORD alone shall be exalted in that day.

12For the day of the LORD of hosts shall be upon every one that is proud and lofty, and upon every one that is lifted up; and he shall be brought low:

13And upon all the cedars of Lebanon, that are high and lifted up, and upon all the oaks of Bashan,

14And upon all the high mountains, and upon all the hills that are lifted up,

15And upon every high tower, and upon every fenced wall,

16And upon all the ships of Tarshish, and upon all pleasant pictures.

17And the loftiness of man shall be bowed down, and the haughtiness of men shall be made low: and the LORD alone shall be exalted in that day.

18And the idols he shall utterly abolish.

19And they shall go into the holes of the rocks, and into the caves of the earth, for fear of the LORD, and for the glory of his majesty, when he ariseth to shake terribly the earth.

20In that day a man shall cast his idols of silver, and his idols of gold, which they made each one for himself to worship, to the moles and to the bats;

21To go into the clefts of the rocks, and into the tops of the ragged rocks, for fear of the LORD, and for the glory of his majesty, when he ariseth to shake terribly the earth.

22Cease ye from man, whose breath is in his nostrils: for wherein is he to be accounted of ?